రాజీ మార్గమే రాజమార్గం

మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

- జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, మార్చి 8: రాజీమార్గమే రాజమార్గమని, కక్షిదారులు పంతాలకు పోకుండా కేసుల్లో రాజీపడాలని జిల్లా జడ్జి రాజేశ్‌బాబు అన్నారు. రాష్ట్రహైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లా పూర్, కల్వకుర్తి, అచ్చం పేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్ల డించారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 33 వేల 582 కేసులు పరిష్కరించబడ్డాయని, రూ.66,1 8,763 కంపెన్సేషన్ ఫీజు వసూలు చేయ డం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. కక్షిదారులందరూ జాతీయలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీమార్గమే రాజ మార్గమన్నారు. రాజీ కుదుర్చు కోవడం వల్ల ఇరువర్గాలు సంతోషంగా ఉంటారని, కక్షలు కర్పన్యాలు లేకుండా సుఖ సం తోషాలతో జీవిస్తారన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సబిత మాట్లాడుతూ.. లోక్‌అ దాలత్ అనేది కక్షిదారులకు గొప్ప అవకాశమన్నారు. సంవత్సరాలపాటు కో ర్టుల చుట్టూ తిరగకుండా త్వరితగతిన వారి కేసులను పరిష్కరిం చుకునే సౌలభ్యం దొరి కిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీకుదుర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనిధి, బార్‌అసో సియేషన్ కార్యదర్శి పర్వత్‌రెడ్డి, న్యాయవాదులు, ఉద్యోగులు, కక్షిదారులు పాల్గొన్నారు.

భూహక్కుల సాధన కమిటీ ఏర్పాటు

కోడేరు, మార్చి 8: మండలంలోని నర్సాయపల్లిలో గత శతాబ్ద కా లంగా రైతులు సాగు చేసుకుంటున్న దేవాదయ భూములకు వారు చెల్లిస్తున్న రసీదులు ఇవ్వాలని డిమాండ్‌తో భూహక్కుల సాధన కమి టీ 15 మంది రైతులతో ఏర్పా టు చేసినట్లు సీపీఎం మండల కార్యదర్శి నరసింహ్మ తెలిపారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న స్థానిక సమస్యల పరి ష్కారంలో భాగంగా శనివారం నర్సాయపల్లిలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతులు సాగు చేస్తున్న భూములకు కిస్తు డబ్బులకు రసీదులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి రైతు వ్యక్తిగతంగా ధర ఖాస్తు ఇవ్వాలని సూచించారు.

అధ్యక్షులుగా నాగారం వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా బండారు మల్లయ్య, దేశ మోని ఈశ్వరయ్య, కేతూరి నరసింహ్మ, ఆంజనేయులు, సుదర్శన్‌గౌడ్, సహాయకార్యదర్శులుగా గోపాల్, రామ్‌కుమార్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, లతో పాటు మరో 15 మ ంది రైతులతో భూహక్కుల సాధన కమి టీ నియామకం చేసినట్లు నరసింహ్మ వివరించారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మాట్లాడుతున్న పర్వత్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 8: పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రథమ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, బకాయి డీఏలను ప్రకటించి పీఆర్సీ నివేదికను తెప్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2008 డీఎస్సీలో సెలెక్ట్ అయి ఇటీవల ఉపా ధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయులను సంఘంలోకి ఆహ్వానించి వారిని సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీశ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మారావు, రమేశ్, కన్వీనర్స్ అనిల్ కుమార్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ప్రతికూలికి ఉపాధి పని కల్పించాలి

తాడూరు, మార్చి 8 : ఉపాధిహామీ పథకం ద్వారా పనిచేసే ప్రతికూలికి కూలి పని దినాలను కల్పించాలని ఎంపీడీవో ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు నాగదేవ్‌పల్లి, అంతారం తదితర గ్రామాల్లో ఉపాధి పనులపై కూలీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రసిద్దార్థతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతంగా రాణించాలి

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని మహిళల ఉన్నతంగా రాణించాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా సాధికారత అభివృద్ధి అనే అంశాలపై సమావేశాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సమా ఖ్య సిబ్బంది తోపాటు అన్ని గ్రామాల్లోని మహిళలు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా టీకాల అధికారి

అమ్రాబాద్, మార్చి 8: చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయి ంచాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ అన్నారు. శనివారం మం డలంలోని మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారుల వ్యాధి నిరోధక టీకాలు, రికార్డులను పరిశీలించారు. నవ జాత శిశువులకు పుట్టిన రోజు నుంచి చిన్నారులకు 15సంవత్సరాలలోపు వారందరికీ వ్యాధి నిరోధక టీకాలను వైద్యులు సూచిం చిన సమయంలో వేయించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి బుధవారం, శనివారం సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని గిరి జన, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తప్పనిసరిగా సూచిం చిన సిబ్బంది ద్వారా వ్యాధిని రోధక టీకాలు వేయాలని సిబ్బందికి చెప్పారు. అనంతరం టీకా నిల్వలు, రికార్డులను పరిశీలించి చిన్నారులకు టీకా వేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శ్రీకాంత్, సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినవి

నేను సకినా బేగం భర్త మహమ్మద్ గౌస్ పాషా, వయస్సు : 65 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసం ఇం.నెం.7-2-6/F, న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ మండలం & జిల్లా, తెలంగాణ. న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ మండలం & జిల్లా తెలంగాణ వద్ద గల సర్వే నం.171 లోని ఓపెన్ ప్లాట్ నం.39 యొక్క ఒరిజినల్ సేల్ డీడ్ నం.206/1991, తేది:29-01-1991 కి చెందిన డాక్యుమెంట్లను జిరాక్స్ కోసం నేను నా నివాసం నుండి రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్‌కు తీసుకు వెళ్తుండగా 24-10-2024 న దారి మధ్యలో నా కవర్‌తో పాటు పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే దిగువ తెలిపిన చిరునామాలో ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.

Cell:7013432649

PLOT FOR SALE

★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.

NT-09423

WANTED

★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.

NT-329867

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా మహిళలకు సన్మానం
- కేక్‌ల కటింగ్

నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 8: జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల యందు నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ మహిళా ఉపా ధ్యాయులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ సైన్స్ కళాశాలలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ అధ్యయన కేంద్రంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సేవాసమితి ఆధ్వర్యంలో..

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 8: మహిళలు మానసికంగా, శారీరకంగా హింసకు గురవుతూ బయటకు చెప్పుకోలేక పోవడం చాలా బాధకరమైన విషయమని షీటీం ఏఎస్సై విజయలక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కంద నులు కళాసేవా సమితి నాగర్‌క ర్నూల్ వారిచే స్థానిక మహిళా గాయనీ గాయకులకు రంగ స్థల కళాకారులను సన్మానించే కార్యక్రమంలో ఆమె మాట్లా డారు. అనంతరం హరికథ బాగవతారిని పద్మాలయ ఆచార్య, గాయనీమణులు సరిత, సంధ్య, యాదమ్మ, వీపనగండ్ల సంధ్య, మిడిదొడ్డి సువర్ణ, ఉదయమ్మ, విమలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాంనాయక్, వహీద్‌ఖాన్, దినకర్, నరసింహారెడ్డి, సత్యం, రాములు, వెంక టేశ్వర్లు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంబీ చర్చిలో ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని ఎం బీ చర్చిలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలోని మహిళలకు బైబిల్, ఆట ల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో గెలు పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

ఎర్రగడ్డ కాలనీలో..

జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డకాల నీలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉమెన్స్‌డేను ఘనంగా నిర్వహించుకున్నారు. సభ్యులు నర్వ చంద్రకళ పాల్గొన్నారు.

అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో

జనరల్ హాస్పిటల్‌లో తెలంగాణ నర్సింగ్ అసో సియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లా పూర్, మార్చి 8: సమాజంలో స్త్రీల యొక్క పాత్ర ఆధునిక అభివృద్ధికి మార్గదర్శకమని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలోని శనివారం ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. పట్టణంలో మాజీ మహిళ ప్రజాప్రతిని ధులకు, అలాగే మున్సిపాలి టీలో పని చేసే మహిళ సిబ్బందికి వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో సన్మానించారు. అలాగే పట్టణంలోని మహా త్మా డిగ్రీ కళాశాలలో మహిళ అధ్యాపకులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పేద ముస్లిం అమ్మాయికి కుట్టుమిషన్ అందజేశారు. రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ము న్సిపాలిటీ మహిళ కౌన్సిలర్లకు, మాజీ జెడ్పీటీసీకి సన్మానం చేశారు. కార్యక్రమాల్లో మాజీ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ర మ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు రవి, ప్రదీప్, రాఘవేం ద్ర, శ్రీదేవి, కుసుమ, రాధిక, హరిక, సుదర్శన్ శెట్టి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 8: పట్ట ణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు కళావతి మాట్లాడారు.. సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, హుస్సేనమ్మ, మమత, సునీత , లక్ష్మి, బీమమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, మార్చి 8: . స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్యలను బార్ అసో సియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సన్మానించారు. పట్టణంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాతో సత్కరించారు. ఐక్యతా ఫౌండేషన్ సహకారంతో కస్తుర్బా పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెం కటరమణ, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, అమరేందర్, ఏజీపీ లక్ష్మణరాజు, నరేందర్‌రెడ్డి, మల్లేశ్, మిత్ర ఫౌండేషన్ చైర్మన్ చంద్రకాం త్‌రెడ్డి, జగన్, అంజిగౌడ్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చం పేట రూరల్, మార్చి8: మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ సంఘాల ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాయలంలో జరిగిన మహిళ దినోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతిమణి, సీబీఎం ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లా డారు.. మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం మహిళ కార్మికులను, సిబ్బందిని, కౌన్సిలర్ల ను శాలువాతో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, కమి షనర్ యాద య్య, మార్కెట్ చైర్‌పర్సన్ రజిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే కోట ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రశాంతి, శోభ, భాగ్యలక్ష్మి, రాధిక, సుధారాణి, విజయశాంతి పాల్గొన్నారు.

అంజనీమాత సేవా సమితి ఆధ్వర్యంలో

అచ్చంపేట టౌన్, మార్చి 8: పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక జూబ్లీనగర్‌లోని అంజనీమాత సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇందిర ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు.. అనంతరం అంజనీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఆమెను సన్మా నించారు. బాలాజీ, రాజపుత్ర సునీతాబా యి, శకుంతల, హేమలత, చంద్రకళ, కృష్ణవేణి, మంగమ్మ, లతా రెడ్డి, సీతమ్మ, కవిత, గంగా బాయి వరలక్ష్మి, శాంతా బాయి, పద్మ పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని ఎంపీడీవో బ్రహ్మచారి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండలంలోని రంగాపూర్‌లో ఉపాధి కూలీలను శాలువాతో సన్మానించారు. కొండారెడ్డిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలకు శాలువాతో సన్మానించారు. ఎపీఓ సుదర్శన్ గౌడ్, ఎపీఎం శ్రీనివాసులు, వివిధ పార్టీలనేతలు ఆంజనేయులు, చందూయాదవ్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఏపీవో ఈశ్వర్‌జీ అన్నారు. మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరిం చుకు మండలంలోని బర్కత్‌పల్లి, పెద్దాపూర్, చెర్కూర్ తదితర గ్రామాల్లో మహిళలను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల మహిళ సమాఖ్య సభ్యులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 8: మహిళ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీలో పనిచేసే మహిళ సిబ్బందిని, అంగాన్‌వాడీ టీచర్లను, ఆశ కార్యకర్తలను మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ విష్ణు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

కోడేరులో..

కోడేరు, మార్చి 8: మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ.. నేటి కంప్యూటర్ యుగంలో కూడా మహిళలు వివక్షతకు గుర వుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల సాధనపై దృష్టి సారించి వరకట్న నిషేధం, మహిళల వివక్షతపై కట్టుదిట్ట మైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. రవి, వెంకట స్వామి, దీప, చెన్నమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 8: మహిళ దినోత్సవం సందర్భంగా స్థానిక మర్రిపల్లిలో ఎమ్మార్సీ భవనంలో పంచాయతీ కార్యదర్శి రవిశంకర్ ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేసి ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మహిళలు స్వయం శక్తితో ఎదగాలని చెప్పారు. సమాజంలో మహిళలదే కీలకపాత్ర అని అన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఎల్లయ్య పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మార్చి 8: మండల కేంద్రంలోని మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐకెపీ కార్యాలయంలో శనివారం ఏరాటు చేసిన కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో లక్ష్మీదేవి, మహిళ సమాఖ్యకు చెందిన ప్రతినిధులను, సీసీలను సన్మానించారు. బాల స్వామి, సీసీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాఘ వేందర్ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, మార్చి 8: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సీడీపీవో దమయంతి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణిం చినప్పుడే సమాజా భివృద్ధి సాధ్యమని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు శాలువాతో సత్కరించారు. సూపర్ వైజర్ గిరిజ, పోషణ అభిమాన్ కో-ఆర్డినేటర్ పార్వతి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల పాల్గొన్నారు.

బల్మూర్‌లో..

బల్మూరు, మార్చి8: మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఎస్సై రమాదేవి, కేజీబీవీలో మహిళ ఉపాధ్యాయులకు పూలమాల శాలువాతో సన్మానం చేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మార్చి 8: మహిళల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని (ఐద్వా) మండల కార్యదర్శి ఆది లక్ష్మీ అన్నారు. శనివారం మండలంలోని అంతర్జా తీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ పాలన చేపట్టిన తర్వాత మహిళలపై దాడులు పెరగాయన్నారు. నాగమణి, గోవిందమ్మ, ఖాదర్‌బి, లక్ష్మీ, చిట్టెమ్మ, రేణుక, సుగుణ, మమతా తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి కస్తుర్బాలో ఉపాధ్యాయురాళ్లను సన్మానించిన మిత్ర ఫౌండేషన్ బృందం

అచ్చంపేటలో మాట్లాడుతున్న సీబీఎం ట్రస్టు చైర్‌పర్సన్ అనురాధ

కొల్లాపూర్‌లో ఆవోపా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన

పెద్దకొత్తపల్లి, మార్చి 8: ఎయిడ్స్ నియంత్ర సంస్థ మహ బూబ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని సాతా పూర్‌లో హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన నిమిత్తం కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. పల్లె సుదుల ద్వారా హెచ్‌ఐవీ ఎలా సోకుతోంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శ్రీనివాస్, నర్సింహ, చెన్నయ్య, వెంకటేశ్, వెంకటస్వామి, వైజీఆర్ కేర్ సంస్థ శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఆశా కార్యకర్తలు హసీనబేగం, గ్రామ పెద్దలు శివ, వెంకటరమణ, నాగరాజు, చంద్రకళ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ధర్నా..

ఊర్కొండ, మార్చి 8: న్యాయం చేయాలని శనివారం ఉదయం రోడ్డుపై మృతుడి కుటుంబ సభ్యులు ధర్నా చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ధర్మతేజ తెలిపిన వివరాలిలా.. నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దం లో చికిత్స పొందుతూ మృతి చెందిన గువ్వ చిన్న వెంక టయ్య కుటుంబ సభ్యులు న్యాంచేయాలని జాతీయరహ దారిపై ధర్నా చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తామని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ముచ్చర్లపల్లిలో ప్రమాదం జరిపిన వ్యక్తి బంధువుల ఇంటిఎదుట పెట్టుకుని ధర్నా నిర్వహించారు. సీఐ నాగార్జున ఘటన స్థలానికి చేరుకుని ఇరువురికి నచ్చ జెప్పినట్లు తెలుస్తుంది.

ఉపాధి మహిళా ఉద్యోగులకు ఘనసన్మానం

అధి కారులచే మహి ళలకు సన్మా నిస్తున్న దృశ్యం

నాగర్‌క ర్నూల్ రూరల్, మార్చి 8: మండల పరిషత్ సమా వేశ మందిరంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధి శాఖ మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో రాజేశ్వరి హాజరై మహిళా ఉద్యో గులను సన్మానించారు. మహిళలు సాధికరాతదిశ వైపు నిత్యం పయనిస్తూ ఉండాలని సూచించారు. మహిళలు చైతన్యవంతులై అభివృద్ధి సాధించినప్పుడే సామా జిక బాధ్యత వైపు అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వర్, శ్రీనివాసులు, ఆనంద్, పవన్, జేఏసీ చైర్మన్ బాలయ్య, సీటీఏ రాజేశ్‌కుమార్, శ్రీనివాసులు, మల్లికార్జున్, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, మంజుల, నాగమణి, మానస, మహేందర్, ప్రవీణ్, బాలరాజు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మార్చి 8: మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవ సాయ రంగంలో మహిళల పాత్ర గుర్తు చేస్తూ అన్ని రంగాల్లో ముందుం డాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, శైల, మహిళలు ఉన్నారు.

గ్రామాల్లో ప్రజాసమస్యలపై సీపీఎం సర్వే

సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 8 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహిస్తున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామాల్లో సమస్యలు అలాగే ఉన్నాయని, పాలకులు మారిన సమస్యలు మాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు ఇండ్లు లేక గుడిసెల్లో దుర్భర మైన జీవనం కొన సాగిస్తున్నారన్నారు. మండలంలోని మంతటి, మల్కాపూర్, పుల్జాల తదితర గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగిందన్నారు. కేశమాల శ్రీను, నాగరా జుగౌడ్, మధు, మహేశ్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

లింగాల, మార్చి 8: మండల కేంద్రంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టు కొని వ్యక్తిపై కేసున మోదు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల మేరకు.. మండ లానికి చెందిన హరీశ్ ఆయా గ్రామాల నుంచి లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొను గోలు చేసి తన ఇంట్లో నిల్వ ఉంచినట్లు చెప్పారు. గ్రామస్తుల సమాచారం మేరకు సీఐ రవీందర్ పర్య వేక్షణలో పోలీసులు సోదాలు చేయగా దాదాపు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్ మెంట్ డీటీ హేమ్లా నాయక్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బెల్లం పట్టివేత కేసునమోదు

లింగాల, మార్చి 8: మండలంలోని మగ్దూం పూర్ చౌరస్తాలో ఉన్న దుకా ణంలో బెల్లం పట్టు కొని వ్యక్తిపై కేసున మోదు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని మగ్దూం పూర్ గ్రామానికి చెందిన కేతావత్ కృష్ణ చౌరస్తాలో డబ్బా వేసుకొని కిరాణం నడుపుతున్నట్లు చెప్పారు. పోలీసులు గస్తీ నిర్వ హిస్తుండగా అక్రమంగా డబ్బాలో నిల్వ ఉంచిన 20కిలోల నల్లబెల్లం, 2కిలోల పట్టికను స్వాధీనం చేసు కొని వ్యక్తిపై కేసున మోదుచేసినట్లు పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

లింగాల, మార్చి 8: మండలంలోని శాయిన్‌పేటకు చెందిన కాట్రాజు అనుషా (20) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా.. మండలంలోని కొత్తకుంటపల్లికి చెందిన ఉడుత నూలి రాములు, బక్కమ్మ కుమార్తె అయిన కాట్రాజు అనుషాను శాయిన్‌పేటకు చెందిన కాట్రాజు పర్శరాములుకు గత యేడాది కింద వివాహం చేశారు. గత మూడు నెలలుగా కొత్తకుంటపల్లిలో ఉంటు కూలీ పనులు చేసుకుంటున్నట్లు చెప్పారు. కాగా కొత్తకుంటపల్లి, అవుసలికుంట గ్రామాలకు వెళ్లే మార్గంలోఉన్న బావిలో బట్టలు ఉతక డానికి మృతురాలి చిన్నమ్మ అయిన ఎల్లమ్మతో కలిసి వెళ్లినట్లు తెలిపారు. బట్టలు ఉతుకు తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోగా వెంటనే భర్త కాట్రాజు పర్శరా ములు దూకి బయటకు తీయగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

లింగాల, మార్చి 8: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, జేసీబీని పట్టుకొని స్వాధీనం పర్చుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలి పిన కథనం మేరకు.. ధారారం సమీపంలోని చీకటి చెరువు వాగులో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను ఫిల్టర్ చేస్తున్నట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. సమాచారం తెలుసు కొని సంఘటన స్థలాన్ని పరిశీలిం చగా మూ డు ట్రాక్టర్లు, జేసీబీ ఉండగా వాటిని స్వాధీన పర్చుకున్నట్లు ఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

కోడేరు, మార్చి 8: చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాళ్లకు వల ఇరుక్కొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మైలారం శివారులో శనివారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా.. పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లికి చెందిన సంగనమోని రాములు (46) కోడేరు మండలం మైలారం శివారులో ఉన్న ఊరకుంటలో చేపలు పట్టడానికి వెళ్లాడు. నీటిలో దిగి వల వేస్తుండగా కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగి మృతి చెందినట్లు వారు తెలిపారు. చుట్టపక్కల పొలాల రైతులు చూసి గ్రామస్తులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని వెలికి తీశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోకారి తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నాగర్‌క ర్నూల్ రూరల్, మార్చి 8: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 77మం ది బాధితులకు మంజూ రైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తుందన్నారు. సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయాల్లో ప్రజలకు అండగా ఉంటూ అనేక కుటుంబాలకు జీవ నోపాధికి మద్దతు లభిస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ రమణరావు, మాజీ కౌన్సిలర్, మండలనాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పోలేపల్లిలో ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

బిజినేపల్లి, మార్చి 8: మండలంలోని పోలేపల్లికి చెందిన ఆగమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మా ర్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుర్మయ్య శనివారం పరామర్శించారు. మృతదేహం వద్ద నివా ళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అంద జేశారు. మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు జహంగీర్, బీఆర్‌ఎస్ నాయకులు పర్వతాలు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 8: మండలంలోని లక్ష్మాపూర్‌కు చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో గత డిసెంబర్ నెలలో మృతి చెందాడు. అయి తే ఇటీవల పెద్దకార్పాములలో 2010-11బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. సమ్మేళనంలో పాల్గొన్న వారి యోగ క్షేమాలను గత జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. అంతేకాదు మృతి చెందిన స్నేహితుడి కుటుంబం ఆర్థిక ఇబ్బం దుల్లో ఉందని తెలుసుకున్నారు. వెంటనే స్నే హితుడి గ్రామానికి వెళ్లి మృతుడి భార్యకు రూ. 25వేలు ఆర్థిక సాయం అందజేశారు. పూర్వ విద్యార్థులు రాజేశ్‌రెడ్డి, గణేశ్, ఖాజా, జాకీర్, జమీల్, వినూత్ గౌడ్, రాము, మహేశ్ ఉన్నారు.

హామీలు మరిచిన ప్రభుత్వం

వంగూరు, మార్చి 8: అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను మరి చిందని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500, కల్యాణలక్ష్మీ ద్వారా లక్ష నూటపద హార్లకు తోడు తులం బంగారం ఇస్తానని ఉదరగొట్టి నేడు వారికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎంతో ఆశతో కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేసిన మహిళలు నేడు తీవ్ర నిరాశకు లోనయ్యారన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అట్టి పథకాలను చేప డుతారని ఎదురు చూసి న మహిళలకు నిరాశనే మిగిలిందన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు.